

జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

జవాన్లకు మద్దతుగా ర్యాలీ

కాగజ్‌నగర్ టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ఎస్పీఎం క్రీడామైదానంలో దేశ సరిహద్దుల్లో ఆర్మీజవానుల వీరోచిత పోరాటానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ శనివారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాకిస్తాన్‌తో తలపడుతూ వీర మరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీ నాయక్‌కు సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించారు. జవాన్లకు ప్రతి ఒక్కరూ మద్దుతు తెలిపాలని కోరారు. కార్యక్ర మంలో వాకర్స్ అసోషియేషన్ సభ్యులు ముంజం ఆనంద్, ఎం. సుభాష్, రాము, మధూకర్, రమేశ్, సిందం శ్రీనివాస్, తాజ్, మొయిన్, రాంచెందర్, ముబారక్, షబ్బీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నాడు



వానాకాలంలో పచ్చగా కనిపిస్తున్న అటవీప్రాంతం(ఫైల్)

కాలం చేసే మాయ

చింతలమానేపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండల కేంద్రం నుంచి కర్జవెల్లి గ్రామం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అటవీ ప్రాంతమంతా ఎండల తీవ్రతకు కళావిహీనంగా మారింది. ఏటా వర్షాకాలం ప్రారంభం నుంచి వసంత రుతువు వరకు ఏటు చూసినా పచ్చదనంతో నిండి ప్రయాణం ఆహ్లాదకంగా సాగుతుంది. కాలం మారుతున్న కొద్దీ ప్రకృతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల ఆకులన్నీ రాలిపోయి ఇలా నిర్జీవంగా మారిపోయింది. వానలు కురిస్తే సహజ సిద్ధ చూపును తీర్చిదిద్దుకుంటుంది.

నేడు



పచ్చదనం కోల్పోయి కనిపిస్తున్న అటవీప్రాంతం

నవేగాం సందర్శించి.. వృద్ధులతో అక్షరాలు దిద్దించి..



వృద్ధురాలితో అక్షరాలు దిద్దిస్తున్న సుందిళ్ల రమేశ్

వాంకిడి, మే 10 (ఆంధ్రజ్యోతి): అక్షర చైతన్యయాత్రలో భాగంగా శనివారం వాంకిడి మండలం నవేగాం గ్రామంలో కాగజ్‌నగర్ మండలం చారిగాం గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుందిళ్ల రమేశ్ వయో వృద్ధులకు, నిరక్షరాసులకు అక్షరాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. అక్షర చైతన్యయాత్రలో భాగంగా శనివారం చీకటి బతుకులు మార్చాలంటే బడీడు పిల్లలందరు నిత్యం బడికి పంంపాలని సూచించారు. చదువు ఒక్కటే అందరి తలరాతలను మారుస్తుందని, చదువుకునే వయస్సులో పిల్లలను బాల కార్మికులుగా మార్చవద్దని కోరారు. మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవితంతో ప్రజలు ఆనందంగా ఉండాలని సూచించారు. మూఢమ్మకాలను విశ్వసించకూడదని చెప్పారు. పర్యావరణమే మనందరికి ప్రాణాలకు రక్షణ అన్నారు. బాల్య వివాహలు చేయవద్దని చెప్పా రు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మీ జీవితాలను మార్చుకోవాలని కోరారు. అనంతరం తన మాట పాటల ద్వారా కంజర వాయిస్తూ ప్రజలకు అర్థమయ్యే సామాన్య భాషలో చైతన్యవంతం చేశారు. అనంతరం ఆయనను గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలు, అంగన్ వాడీ టీచర్ కౌసల్య, ఎఫ్ఏ గులాబ్, ఆశా వర్కర్ గంగుబాయి, నానయ్య పాల్గొన్నారు.



రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు

- ఆధార్ తరహాలో 11 అంకెలతో కేటాయింపు
- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం
- ప్రారంభమైన నమోదు ప్రక్రియ
- జిల్లాలో 1,38,588 మంది రైతులు

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతీ రైతుకు 'రైతు విశిష్ట సంఖ్య' ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 5 నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. మొదట నెల రోజుల పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో చేపడుతారు. ఆ తరువాత మీ సేవా, ఏజెన్సీల ద్వారా ఈ కార్యక్రమం కొనసాగనుంది. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు ఈ గుర్తింపు కార్డు ప్రామాణికం కానుంది. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయాధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసు పుస్తకంలోని భూ యాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతులకు 11అంకెలతో ఉన్న గుర్తింపు కార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్‌లో పాటు పంటల బీమా, మౌలిక సదుపాయాల కల్పన వంటి పథకాలను అమలు చేయనున్నారు. ఇప్ప టి వరకు సరైన గణంకాలు ఉన్న ధ్రువీకరణ పత్రాలు నమోదు కాకపోవడం, వివరాలు లేక పోవడంతో రైతులకు సకాలంలో పథకాలు అందడం లేదని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వాలని నిర్ణయించి ఈ పథకాన్ని ప్రారం భించింది.

● జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలోని 15 మండలాల పరిధిలో 4,41,078 ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో 1,38,588 మంది రైతులు ఉన్నారు. వీరందరికి విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించనున్నారు. అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇప్పటికే మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ కార్యక్రమం పై శిక్షణ నిర్వహించారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు భూ యజమాన్య పట్టదారు పాసుపుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవల్సి ఉంటుంది. అనంతరం లబ్ధిదారులకు ఓటీపీ వస్తుంది. దానిని ధ్రువీకరించుకున్న తరువాత రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు.ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్‌లో వచ్చే విడతల నిధుల విడుదలకు దీనిని ప్రామాణికంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోనుంది.

● వివరాల డిజిటలైజేషన్‌కు..

గతంలో అధికార యంత్రాంగం రైతుల వివరాలను డిజిటలైజేషన్ చేయడానికి సమస్యగా ఉండేది. దీంతో కేంద్ర ప్రభుత్వం వీటన్నింటి పరిష్కరాలకు విశిష్ఠ గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. గతంలోనే కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలలో నమోదు చేసింది. కానీ తెలంగాణలో మాత్రం వాయిదా పడింది. తాజాగా అగ్రి స్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టే ఈ పథకాలకు రాష్ట్రంలో అమలయ్యే రైతు భరోసా, రుణ మాఫీ ప్రక్రి యలను ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. మొత్తానికి విశిష్ఠకార్డులు అందుబాటులోకి రానుండడంతో సమస్యలు తొలగిపోయే అవకాశాలు ఉన్నాయి. త్వరగా విశిష్ట గుర్తింపు కార్డులు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

మండలాల వారీగా రైతులు, సాగు విస్తీర్ణం ఇలా..

మండలం	రైతులు	సాగువిస్తీర్ణం (ఎకరాల్లో)
ఆసిఫాబాద్	12,819	41,374
రెబ్బెన	12,676	37,549
తిర్యాణి	8,301	25,073
వాంకిడి	10,537	39,907
కాగజ్‌నగర్	13,629	38,955
కౌటాల	7,565	21,913
సిర్పూర్(టి)	7,553	21,842
బెజ్జూరు	10,572	28,160
చింతలమానేపల్లి	8,678	24,665
దహెగాం	12,744	35,472
పెంచికల్‌పేట	6,261	15,729
జైనూరు	7,214	30,688
కెరమెరి	8,194	30,137
లింగాపూర్	5,783	23,966
సిర్పూర్(యు)	6,062	25,648
మొత్తం	1,38,588	4,41,078

వివరాలు నమోదు చేస్తున్నాం..

- మిలింద్‌కుమార్, ఏడీఏ, ఆసిఫాబాద్



రైతు విశిష్ట గుర్తింపు కార్డు వివరాల నమోదు ప్రక్రి య ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభించాం. క్లస్టర్ పరిధిలో ఏఈవోలు వివరాల నమోదు చేపడుతున్నారు. రైతులు తమ పట్టా పాస్‌పుస్తకం, అధార్‌కార్డు, అధార్‌కార్డుతో లింక్ ఉన్న మోబైల్ నంబరును వెంట తీసుకువచ్చి వివరాలను నమోదు చేసుకోవాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. ధ్రువీకరించిన తర్వాత రైతులకు విశిష్ట గుర్తింపు నంబరు కేటాయించడం జరుగుతుంది. విశిష్ట గుర్తింపు నంబరుతో పీఎం కిషాన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ అన్ని పథకాలు వర్తిస్తాయి.

రేపు బుద్ధ జయంతి



నాగమ్మ చెరువులో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహం

సిర్పూర్(టి), మే 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో సోమవారం బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని బుద్ధ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నారు. బుద్ధ జయంతిని విజయవంతం చేసేందుకు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గతంలో సొంత నిధులతో నాగమ్మ చెరువులో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదే శ్‌లోని ఆళ్లగడ్డలో ప్రత్యేక నిపుణులతో బుద్ధ విగ్రహాన్ని తయారు చేయించారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బాండ్‌లో ఉన్న విధంగా సిర్పూర్(టి)లోని నాగమ్మ చెరువులో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించారు. బతుకమ్మ ఘాట్ నుంచి నేరు గా బుద్ధ విగ్రహం వద్దకు వచ్చే విధంగా ప్రత్యేక రహదారి పనులు చేపడుతున్నారు. సోమవారం బుద్ధ విగ్రహం వద్ద కవ్వాలి కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ చైర్మన్ దుర్గం విక్రమ్ కోరారు.

నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దు



మాట్లాడుతున్న ఎస్సై అనిల్‌కుమార్

లింగాపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయొద్దని ఎస్సై అనిల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు పత్తివితనాలు కొనేముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారుల సూచన మేరకు లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధిచిన రశీదు తీసుకుని భద్రపరుచుకోవాలని తెలిపారు. దుకాణదారులు మోసం చేస్తే నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగహన పెంచుకోవాలని తెలిపారు.

ఆత్మీయ సమ్మేళానికి తరలివెళ్లిన కార్యదర్శులు

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని వీఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం(టీపీఎస్ఎఫ్)కు జిల్లా నుంచి పలువురు కార్యదర్శులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో జిల్లా అధ్యక్షుడు కృష్ణ, మండలాధ్యక్షుడు హరీష్, కార్యదర్శులు తిరుపతి, రాందాస్, వెంకట్, ప్రసాద్, సంతోష్, దేవరాజ్, జైతురాం తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యాహియా ఆధ్వర్యంలో శనివారం పట్ట ణంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబలి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సభ్యులు వినాయకరావు, శంకర్, భీంరావు, ముబషీర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

20న చేపట్టే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. శనివారం దేశ వ్యాప్త సమ్మెకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం అవలం బిస్తున్న విధానాలతో కార్మికులు ఇబ్బందులు పడుతారని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే సమ్మె చేపడుతున్నామని చెప్పారు. చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్, మధుసూదన్, స్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PALLEVENI MALLAMMA W/o. LINGAIAH (old name), D.O.B. 01-07-1955, R/o. 3-1-168, SUBASH CHANDRA BOSE COLONY, KAGAZNAGAR (M), KOMURAMBEEM (D), TELANGANA 504296. I have changed my name as PALLEVENI RAJAMMA W/o. PALLEVENI LINGAIAH (New name)

ఎండిన నాగమ్మ చెరువు

● ప్రధాన కాలువలో చెత్తాచెదారం ● సాగునీరు అందక రైతుల అవస్థలు ● పట్టించుకోని అధికారులు



అడుగంటిన నాగమ్మ చెరువు

సిర్పూర్(టి), మే 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నాగమ్మ చెరువు ఎండిపోతున్నది. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని మినీ ట్యాంక్ బాండ్ నాగమ్మ చెరువుకు అనుసంధానంగా ఉన్న పెద్దబండ వాగు నుంచి వచ్చే నీరు ప్రధాన కాలువ పూడికతో నిండి పోవడం వల్ల చెరువులోకి నీరు రాక ఎండిపోతుంది. దీంతో చెరువు కింద ఉన్న ఆయకట్టు సాగు భూముల రైతులు ఈ సారి వరి, గోదుమ పంటలు సాగు చేయగా నష్ట పోయారు. నాగమ్మ చెరువు కింద 1,200 ఎకరాల భూమి ఆకట్టు సాగు ఉంది. మొదటి పంటకు నీరు పుష్కలంగా అందినప్పటికీ రెండో పంటకు మాత్రం చెరువు పూర్తిగా ఎండి పోయి ఇటు పవువులకు తాగునీరు, పంటలకు సాగు నీరు అందక రైతులు పంట భూములను వృధాగా వదిలేశారు. ప్రధానంగా ఈ చెరువు కింద వానాకాంలో వర్షపు నీటితో పంటలు సాగు చేస్తారు. యాసంగి పంట కోసం గత పది సంవత్సరాల క్రితం పెద్దబండ వాగులో ప్రవహిస్తున్న నీటిని చెక్ డ్యాం కాలువల ద్వారా మళ్లించడానికి లక్షలు వెచ్చించి మినీ ట్యాంక్ బాండ్‌ను నిర్మించారు. వాగు నీరు ప్రధాన కాలువల ద్వారా మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, బెస్తవాడ, రైల్వే స్టేషన్, గొల్లవాడ ప్రాంతాల మీదుగా భీమన్న కుంట వరకు కాలువలు నిర్మించారు. వాగులో నీరు పెరిగే కొద్ది కాలువల ద్వారా భీమన్న కుంటలో నిలువ అయిన నీరు నాగమ్మ చెరువుకు పారుతుంది. దీంతో ఇటు వర్షపు నీరు చెక్ డ్యాం చేరడం వల్ల చెరువు నిండి రెండు పంటలకు పుష్కలంగా నీరు ఉండేది. కానీ ప్రస్తుతం ఈ చెక్ డ్యాం కాలువలు చెత్తాచెదారంతో నిండి పోయాయి. అధికారులు వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో భీమన్న కుంట, నాగమ్మ చెరువు కాలువల ద్వారా నీరు రావడం లేదు. దీంతో రైతులు రెండో పంట సాగుపై ఆశలు వదులు కోవల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూడుకు పోయిన కాలువలకు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ప్రజల రక్షణే ధ్యేయం



మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచామని, ప్రజల రక్షణే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన బస్టాండులు, రైల్వే స్టేషన్, ప్రధాన రహదారులో రద్దీ గల ప్రాంతాలలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీంతో ప్రత్యేక బలగాలతో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. జల్లాలో బస్టాండు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించనున్నామని అన్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనబడిన వెంటనే 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని చెప్పారు. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని చెప్పారు. దేశ భద్రత సున్నితమైన అంశాలపై పోస్టు చేసే ముందు జాగ్రత్త వహించాలని సూచించారు. పోలీసు శాఖ అధికారిక సమాచారాన్నే నమ్మాలని ఎస్పీ తెలిపారు.

దూరమే..భారం



అగ్నిమాపక కేంద్రం లేక ఇబ్బందులు

మారుమూల మండలాల్లో ఏటా రూ. లక్షల ఆస్తి నష్టం

కౌటాల, మే 10 (ఆంధ్రజ్యోతి): ఏటా వేసవిలో అగ్ని ప్రమాదాలు పెరుగుతున్నాయి. చిన్నపాటి నిప్పు రవ్వ పడ్డా క్షణకాలంలో మంటలు పెద్ద ఎత్తున వ్యాపిస్తాయి. వాటిని అదుపు చేయడానికి అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉండాలి. కానీ జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం మూడు ఉన్నాయి. కనీసం రెండు మండలాలకు ఒక్కటైనా ఫైర్ స్టేషన్‌లు ఉండాలి. కాగా కేవలం కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ పట్టణాల్లో మూడు ఫైరింజన్లు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాలకు ఇక్కడి నుంచే సేవలు అందిస్తున్నారు. వీటిలో మూడు ఫైర్ ఇంజన్లు ఉన్నాయి. జిల్లా విస్తీర్ణం అధికంగా ఉండడంతో దూర భారం పెరిగి ప్రమాద స్థలానికి సరైన సమయంలో చేరుకోవడానికి వీలు పడడం లేదు. దీంతో జరగాల్సిన నష్టం జరిగాకగానీ అగ్నిమాపక సిబ్బంది రారు అనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది.

50 వేల జనాభాకు..

అగ్నిమాపక శాఖ చెబుతున్న ప్రకారం 50 వేల జనాభాకు ఒక్క ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా సుమారు 10 స్టేషన్లు ఉండాల్సి ఉండగా రెండు ఫైర్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయి. దీంతో దూరాభారం, సమయపాలన సరిపోక ప్రమాద స్థలానికి చేరే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ప్రమాద సంఘటన సమాచారంతో అప్రమత్తమై బయలు దేరినప్పటికీ సరైన సమయంలో ఘటనా స్థలానికి చేరుకోలేక పోవడంతో ప్రమాద తీవ్రతను తగ్గించలేక పోతున్నారు. జిల్లాలో ఎక్కువ అటవీ ప్రాంతం ఉండ డం, సరైన రోడ్డు సౌకర్యం సైతం లేకుండా పోయింది. దీంతో కెరమెరి, జైనూర్, బెజ్జూరు, దహెగాం లాంటి ప్రాంతాలకు చేరుకోవడానికి సుమారు మూడు గంటల కు పైగా సమయం పడుతోంది. దీంతో ఆస్తి నష్టం జరిగిపోతుంది.

అధికారులు విఫలం..

అత్యవసర సేవ అయిన అగ్నిమాపక కేంద్రాలను గ్రామాలకు చేరవ చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారు. సిర్పూర్ నియోజక వర్గంలో ఏకైక అగ్ని మాపక కేంద్రం కాగజ్‌నగర్ పట్టణంలో ఉంది. కాగజ్‌నగర్ నుంచి కౌటాల 40 కిలోమీటర్లు, చింతల మానేపల్లి 55 కిలోమీటర్లు, బెజ్జూరు 70 కిలోమీటర్లు వరకు దగ్గరలో అగ్నిమాపక కేంద్రం లేక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రంలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూరు మండలాలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఎప్పటి నుంచో కౌటాలలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. గతంలో అగ్ని ప్రమాదాలు జరిగితే కాగజ్‌నగర్ నుంచి 40 కిలో మీటర్ల దూరం నుంచి కౌటాలకు చేరుకునే లోపు ఆస్తులు ఖాళీ బూడిదైన సంఘటనలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం ముత్తంపేటలో అగ్ని ప్రమాదానికి రెండిళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కౌటాలలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

కాలుతున్న ఆస్తులు

కుమరం మాంతయ్య, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్



మారుమూల ప్రాంతాల్లో వేసవిలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుని ఆస్తులు కాలిపోతున్నాయి. కాగజ్‌నగర్ నుంచి అగ్నిమాపక కేంద్రం రావడానికి సమయం పడు తుండ డంతో మంటలు వ్యాపించి ఆస్తులు దగ్ధమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం అగ్నిమాప క కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.



అగ్ని ప్రమాదంలో కాలుతున్న ఇళ్లు (ఫైల్)

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి..

బండి శైలజ, కౌటాల



మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం కాగజ్‌నగర్‌లో అగ్నిమాపక కేంద్రం ఉంది. కౌటాలకు కాగజ్‌నగర్ 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రమాదం జరిగితే అక్కడి నుంచి చేరుకునే లోపలే ఆస్తులు మంటలకు దగ్ధమవుతున్నాయి. కౌటాలలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లయితే చింతలమానేపల్లి, బెజ్జూరు మండలాలకు కూడా అందుబాటులో ఉంటుంది.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

ప్రేంకుమార్, కాగజ్‌నగర్ పట్టణ ఇన్‌స్పెక్టర్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఇన్‌స్పెక్టర్: పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కోస ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ప్రజల సహకారంతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అసాంఘిక కార్యకాలపాలు చోటు చేసుకోకుండా సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఇన్‌స్పెక్టర్: పట్టణంలోని అన్ని కూడళ్లతో పాటు ప్రత్యేక ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రణాళికలు తయారు చేస్తాం. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చోటు చేసుకోవు. వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో సట్టా, మట్కా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారు?

ఇన్‌స్పెక్టర్: పట్టణంలో ప్రస్తుతానికి సట్టా, మట్కా అదుపులో ఉంది. సట్టా, మట్కాకు యువకులు దూరంగా ఉండాలి. కేసులు నమోదు అయితే యువత భవిష్యత్తుకు నష్టం వాటిల్లుతుంది. సట్టా, మట్కా నిర్వాహకులు, ఆడేవారి వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

ఆంధ్రజ్యోతి: సైబర్ నేరాలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఇన్‌స్పెక్టర్: సైబర్ నేరాల బారిన పడితే ఖాతాల్లోనే సొమ్ము మొత్తం దోపిడీకి చేస్తారు. అందువల్ల సోషల్ మీడియాలో వచ్చే పోస్టులకు స్పందించకూడదు. అనుమానాస్పద లింకులు ఓపెన్, షేర్ చేయకుండా ఉండాలి. సైబర్ నేరాల వివరాలు పోలీసులనుగానీ 100 నంబర్‌కు గానీ డయల్ చేసి సమాచారం ఇవ్వాలి.

- కాగజ్‌నగర్ టౌన్, ఆంధ్రజ్యోతి

నీలగిరి సాగుకు చేయూతనిస్తాం

ఎస్పీఎం యూనిట్ హెడ్ ఏకే మిశ్రా



మాట్లాడుతున్న ఎస్పీఎం యూనిట్ హెడ్ ఏకే మిశ్రా

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): నీలగిరి పండించే రైతులకు చేయూతనిస్తామని ఎస్పీఎం యూనిట్ హెడ్ ఏకే మిశ్రా తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ ఎస్పీఎం హెచ్‌ఆర్‌డీ హాలులో నీలగిరి పండించే రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీఎం పునరుద్ధరించిన అనంతరం ఆధునిక పరికరాలతో ఉత్పత్తి కొనసాగిస్తున్నామని చెప్పారు. 20 ఏళ్ల వరకు నీలగిరి పండించే పంటను తామే స్వయంగా కొనుగోలు చేస్తామన్నారు. తాము ఇచ్చే విత్తనాలతో కేవలం మూడేళ్లలోనే పంట వస్తుందని చెప్పారు. పెట్టుబడికి మూడింతలు ఆదాయం ఉంటుందని తెలిపారు. తాము ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నీలగిరి పండించిన రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం రైతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీఎం ప్రతినిధులు గిరి, అనీల్ కుమార్ సర్కార్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

రాజీమార్గం ద్వారా వివాదాల పరిష్కారం



కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్‌పాల్, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు

ఆసిఫాబాద్, మే 10 (ఆంధ్రజ్యోతి): రాజీమార్గం ద్వారా వివాదాలను పరిష్కరిం చేందుకు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా కృషి చేస్తున్నా మని తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజోయ్‌పాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శనివారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, జిల్లా న్యాయమూర్తులు యువరాజ, అనంత లక్ష్మి, అజయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి రవీందర్‌తో కలిసి కమ్యూనిటీ మీడి యేషన్ సెంటర్ నిర్వాహణపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో మధ్యవర్తిత్వ కేంద్రం కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామని తెలిపారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో చిన్న చిన్న కుటుంబ, ఇతర తగాదాలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రాజీమార్గం ద్వారా సమస్యలు పరిష్కరించు కోవడం వల్ల పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాలలో కేసులు తగ్గుతాయని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా వేర్వేరు కమ్యూనిటీ కేంద్రాల ద్వారా సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతంగా నిర్వ హిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిజామాబాద్, కామారెడ్డిలలో ఈ సెంటర్లను ప్రారంభించామని తెలిపారు. 10వ మధ్యవర్తిత్వ కేంద్రం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలో కొనసాగుతున్న కేంద్రాల ద్వారా పలు సమస్యలు పరిష్కరించారని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ మాట్లడుతూ మధ్యవర్తిత్వం కేంద్రం కోసం జిల్లాలోని 15 మండలాల్లో 18 మందిని గుర్తించామని తెలిపారు. కోర్టు ఖర్చుల గురించి కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అటువంటివి లేకుండా ఉచిత న్యాయం అందే విధంగా 2023లో తీసుకు వచ్చిన మీడియేషన్ చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లా డుతూ జిల్లాలో మధ్యవర్తిత్వ కేంద్రం ప్రజా ప్రయోజనకరంగా ఉంటుంద న్నారు. ఇప్పటికే గిరిజనుల రాయిసెంటర్లు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. వాటికి కొనసాగింపుగా మధ్యవర్తిత్వ కేంద్రాలు పని చేయడం మరింత ఉపయోగకరమని తెలిపారు. ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా మా ట్లాడుతూ గిరిజన సంస్కృతిలో ఎన్నో ఏళ్లుగా సర్‌మేడీలు, మేడిలు, రాయిసెం టర్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వ కేంద్రాలకు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. అంతకు ముందు జిల్లాకు చేరుకున్న తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జడ్జికి కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు. వందేమాతర గీతాలపన అనంతరం పహల్గాం బాధితు లకు నివాళిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, సీనియర్ సివిల్ జడ్జిలు అనంతలక్ష్మి, అజయ్, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, ఆర్డీవో లోకేశ్వర్, ఎస్‌డీపీవో చిత్తరంజన్, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కేసులో ఇద్దరి అరెస్టు

మంచిర్యాలక్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాంనగర్, ఎన్టీఆర్‌నగర్‌లో అక్రమంగా పీడీఎస్ రైస్ ఉంచిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతల మోసెస్ ఎన్టీఆర్‌నగర్‌లో పీడీఎస్ రైసును టాటా ఏసీలో నిల్వ ఉంచారు. సమాచారంతో దాడి చేయగా టాటా ఏసీలో పీడీఎస్ రైస్ 70 బస్తాలను స్వాధీన పరుచుకున్నారు. అలాగే పాస్తం నరేశ్ ఎన్టీఆర్ నగర్‌లో 30 బస్తాలను స్వాధీన పరుచుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యాన్ని అమ్ముకున్న వారితో పాటు కొన్నవారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

హక్కు పత్రాలు ఉంటేనే సాగు చేసుకోవాలి

కోటపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): పోడు భూములకు అటవీ హక్కు పత్రాలు ఉంటేనే వ్యవసాయం సాగు చేసుకోవాలని కోటపల్లి అటవీ శాఖ రేంజర్ సదానందం పేర్కొన్నారు. శనివారం మండలంలోని పిన్నారం గ్రామంలో అటవీ శాఖ భూములు,బౌండరీ లైన్ తదితర అంశాలపై ఆరా తీశారు. అటవీ సిబ్బందితోకలిసి భూములను పరిశీలించిన అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూముల్లోకి ఎవరు వెళ్లవద్దని, పోడు సాగు చేయవద్దని తెలిపారు. గతంలో సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఉంటేనే వ్యవసాయం చేసుకోవాలని హక్కు పత్రాలు లేకుండా పోడు భూములను సాగు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.



భూములను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

ఖర్జవెల్లి పరిధిలో తునికాకు సేకరణ ప్రారంభం

చింతలమానేపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖర్జవెల్లి రేంజ్ పరిధిలోని గంగాపూర్, కర్జెల్లి తదితర గ్రామాల్లో తునికాకు సేకరణ శనివారం ప్రారంభమైంది. ఆయా గ్రామాల్లో ప్రజలు తెల్లవారు జామునే సమీప అటవీ ప్రాంతాల్లోకి వెళ్లి తునికాకు సేకరించి కట్టలు కట్టి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కల్లాల్లో తునికాకు కట్టలను విక్రయిస్తారు. వేసవి పంటగా భావించే తునికాకు సేకరణతో ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనున్నది.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

కౌటాల, మే 10 (ఆంధ్రజ్యోతి): సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో హనుమంతు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సంబంధించిన వాటిని పరిశీలించి అభినందించారు. కరాటే, డ్యాన్స్, యోగా, ఇండర్ గేమ్స్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు రమేశ్, శివాజీ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, మే 10 (ఆంధ్రజ్యోతి): కౌటాల మండలంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ అంజల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాసిపేట 2 గని కార్మికులకు బోనస్



కాసిపేట 2వ గనిపై మాట్లాడుతున్న డీజీఎం రాజన్న

కాసిపేట, మే10 (ఆంధ్రజ్యోతి): మందమర్రి డివిజన్ పరిధిలోని కాసిపేట 2వ గనిలో కార్మికుల సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తిలక్ష్యాలను అధిగమించినందుకు ఇన్సెంటీవ్, బోనస్‌లను ప్రకటిస్తున్నట్లు ఐఈడీ డిప్యూటి జనరల్ మేనేజర్ రాజన్న తెలిపారు. కాసిపేట 2వ గనిపై శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాసిపేట2వ గని కార్మికులు అంకితభావం, సమిష్టి కృషి వల్ల నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంపై కార్మికులను ఆయన అభినందించారు. అలాగే అందరిని ప్రోత్సహించేందుకు కేటగిరిల వారిగా ఇన్సెంటీవ్, బోనస్‌లను అందజేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో కూడ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణిలో కాసిపేట2వ గనిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాసిపేట 2వ గని కార్మికులకు ఇన్సెంటీవ్, బోనస్‌లు చెల్లించడం వల్ల కార్మికులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఇలాంటి ప్రోత్సహకాలు కార్మికులను ప్రేరేపించి అధిక ఉత్పత్తి సాధించేందుకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి గోళ్ల శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ రవిశంకర్, వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



శాంతి స్టేడియంలో మౌలిక వసతులు కల్పించాలి

శ్రీరాంపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో మౌలిక వసతులు కల్పించాలని శనివారం సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఏఐటీయూసీ డిప్యూటి ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదాలు మాట్లాడుతూ కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో సౌకర్యాలు లేక కార్మికు లు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. స్టేడియం చుట్టూ ప్రహారీ గోడ లేకపోవడంతో స్టేడియంలో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి సీసాలను పడేస్తుండడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విద్యుత్ దీపాలు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు స్టేడియం అడ్డాగా మారిందన్నారు. సింరగేణి యాజమాన్యం స్పందించి స్టేడియంలో ప్రహరీ గోడ, విద్యుత్ దీపాలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, కొమురయ్య, నాగబూషణం, ప్రసాద్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రత ప్రమాణాలు పాటించాలి

మందమర్రిటౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి) : సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి విద్యుత్ భద్రత ప్రమాణాలు పాటించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ , కోమల్ చౌదరిలు అన్నారు. శనివారం స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్ హాలులో ఎలక్ట్రికల్ సేఫ్టీపై నిర్వహించిన సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. గనులు, డిపార్టుమెంట్లలో విద్యుత్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. అండర్‌గ్రౌండ్ ఉపరితల గనుల్లో విద్యుత్ వాడకంపై, జాగ్రత్తలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గనుల్లో ఎలక్ట్రికల్ పరికరాలు తొలగించేటప్పుడు వేరే చోట అమర్చేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. గనులు, డిపార్టుమెంట్లలో విద్యుత్ తనిఖీలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం దేవేందర్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఎఎస్‌వో రవీందర్, గ్రూపు ఏజెంటు రాంబాబు, ఓసీపీ పీవో మల్లయ్య, ఇంజనీర్‌లు, ఎలక్ట్రికల్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మాట్లాడుతున్న జీఎం దేవేందర్

మందమర్రిరూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. రామకృష్ణపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలను శనివారం ఆయన ప్రారంభించారు. సీనియర్ క్రీడాకారుల పర్యవేక్షణలో ఆర్ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ధృడతం, మానసిక ఉల్లాసం కలుగుతుం దన్నారు. యువకులు ఎంచుకున్న క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలకు సింగరేణి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీఎం శ్యాంసుం దర్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాజు, నాయకులు సమ్మయ్య పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, మే 10 (ఆంధ్రజ్యోతి): గోలేటి సీహెచ్‌పీలో లోడర్ ఆపరేటర్స్ పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ ఆధ్వర్యంలో శనివారం సీహెచ్‌పీ ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోడర్ ఆపరేటర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు, సీపీపీఎఫ్ పూర్తి వివరాలు అందజేయాలని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆపరేటర్స్ నారాయణ, రాజు, మహేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



కమ్మనైనది అమ్మ ప్రేమ


నేడు ప్రపంచ మాతృ దినోత్సవం



నస్పూర్, మే 10 (ఆంధ్రజ్యోతి): అనురాగం.. ఆత్మీయతకు రూపం అమ్మ.. అమృతానికి అర్ప ణకు ఆలంబన.. త్యాగానికి నిర్వచనం.. 'మనిషి పుట్టుకకు పట్టుగొమ్మ అమ్మ' అని అంటాడు ఓ కవి. నవమాసాలు మోయడంతో మొదలు బుడిబుడి అడుగుల నడకను, భవితను నిర్దేశించే నడతను నేర్పుతుంది. ఎంత ఎదిగినా ఎప్పుడు తమ పిల్లల క్షేమం కోసం పరితపి స్తుంది. అందుకే అమ్మను మించి మరో దైవ మున్నదా? అంటారు. శాస్త్రాలు కూడా మాతృ దేవోభవ అని చెప్పాయి. ప్రతీ వ్యక్తి జీవితంలో తల్లి శిక్షణ, తండ్రి ఆదర్శం. గురువు ప్రేరణ తప్పనిసరని పురాణాలు బోధిస్తున్నాయి. జన్మని చ్చింది మొదలు పెద్దయ్యే వరకు లాలించి, బుజ్జగించి, కోప్పడి, కొట్టి తిట్టి, ప్రేమించి అనేక రకాలుగా బిడ్డ ఎదుగుదల కోసం ఓపిక ఉన్నంతకాలం పరితపిస్తుంది. ఆ మాతృ మూర్తికి ఎంత ఎంత చేసినా తక్కువే. అమ్మ ప్రేమను అర్థం చేసుకొని హృదయాలను కరి గించి పునీతం చేసేందుకే మదర్స్ డే పుట్టిం దేమో. అమ్మను ఆది నుంచి అవసాన కాలం వరకు కంటికి రెప్పలా చూసు కుంటూ ఆమె రుణం తీర్చుకునేందుకు ప్రతిన బూనక తప్ప దు. ఈ నెల 11న (రెండో ఆదివారం) మాతృ దినోత్సవం సందర్భంగా... ఆంధ్రజ్యోతి ప్రత్యేకం.

తొలి గురువు అమ్మ...

చీకటికి చంద్రబింబంలా.. ఆకలికి కుంభంలా... మన జీవితంలో అమ్మ పాత్ర అపురూపం.. మారుతున్న కాలంలో మార్పులెన్ని వచ్చిన మాతృప్రేమలో మాత్రం ఏ మార్పులేదని నిరూపిస్తుంది. తొలి నేస్తం, తొలి గురువు, తొలి ప్రేమా.. అన్నీ అమ్మవే.. కోపంలో అరిచి నా, ప్రేమతో బుజ్జగించినా.. తప్పుడు పనులు చేసినా.. అ క్కున చేర్చుకుంటుంది అమ్మ. బెత్తంపట్టి అక్షరాలను నే ర్పించి చేయి పట్టి ప్రపంచాన్ని ఇలా ఉంటుందని చూ పెడుతుంది. మార్గాలెన్ని ఉన్నా మంచి బాటను ఎంచుకోవాలని, మాటలెన్ని అంటున్నా, చూసినదాన్నే నమ్మి ముందుకు సాగాలని చెబుతుంది. అమ్మ తనకోసం ఏదీ దాచుకోదు, నిస్వార్థమైన ప్రేమను పంచే అమ్మకోసం ప్రతి రోజు అపురూపమైన కానుకలవుదాం.. ఆనందాన్ని పంచే క్షణాలవుదాం... జీవితాంతం గుర్తుండే జ్ఞాపకాలవుదాం..



మాతృదినోత్సవ నేపథ్యం

మదర్ ఆఫ్ గాడ్స్‌గా భావించే రియాకు నివాళి సమ ర్పిం చే క్రమంలో రోమన్‌లు మదర్ ఆఫ్ గాడెస్‌గా పరి గణించే సైబెల్‌కి గౌరవ సూచికంగా మాతృదినోత్సవా న్ని నిర్వహించే వారు. 17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో 40 రోజుల్లోని నాలుగో ఆదివారం తల్లులకు గౌరవ పూర్వ కంగా మదరింగ్ సండే పేరిట ఉత్సవాలు నిర్వహిం చా రు. 1872లో అమెరికాలో ఆలియావర్డ్ హోవే అనే మ హిళ తొలిసారి ప్రపంచ శాంతి కోసం మాతృదినోత్స వం జరుపాలని ప్రతిపాదించారు. ఇందు కోసం బోస్టన్‌లో సమావేశాలు ఏర్పాటు చేశారు. సివిల్ వార్ గాయాల స్మృతులను చెరిగిపోయేలా చేసేందుకు మదర్స్ ఫ్రెండ్స్ షిప్ డే నిర్వహించిన అన్నా మేరీ జెర్విన్ అనే మహిళ 1905, మే 9న చనిపోయింది. ఆవిడ కూతురైన మిస్ జెర్విస్ మాతృ దినోత్సవం నిర్వహించాలని ప్రచా రం చేయడంతో పాటు తన తల్లి ద్వితీయ వర్ధంతి సం దర్భంగా మే నెల రెండో ఆదివారం తొలిసారి 1910లో వర్జీనియాలో మాతృదినోత్సవం నిర్వహించింది. జెర్విన్ కృషి ఫలితంగా 1911 నాటికి అమెరికా అన్ని రాష్ట్రాల్లో ఈ దినోత్సం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. 1914లో నాటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ మాతృ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించ డంతోపాటు ఆ రోజును జాతీయ సెలవు దినంగా ప్రక టించారు. కాల క్రమేణా ప్రపంచమంతటా వ్యాప్తి చెంది సుమారు 40కి పైగా దేశాల్లో ఏటా మే 2వ ఆదివా రాన్ని మదర్స్‌డేగా జరుపుకుంటున్నారు.

ఇక చకచకా..

(5వ పేజీ తరువాయి)

కార్యాలయంలో రోజుకు కనీసం 96 రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు 48 స్లాట్లు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 48 చొప్పున స్లాట్లు కేటా యించారు. అంటే ఒక్కో సబ్ రిజిస్ట్రారు గరిష్ఠంగా 48 స్లాట్లు వరకు రిజిస్ట్రేషన్ చేస్తారు. గతంలో రోజు ఒక్కో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 36 స్లాట్లు మాత్రమే అందుబాటులో ఉంచగా, నూతన విధానంలో వాటి సంఖ్యను 48కి పెంచారు. ఇదిలా ఉండగా, స్లాట్ బుక్ చేసుకోలేని వారి కోసం అత్యవసర రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇలాంటి వారి కోసం రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ప్రత్యేకంగా వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తారు. వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లు రోజుకు కేవలం అయిదు మాత్రమే చేసుకునే అవకాశం ఉంది. నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో ఈ రిజిస్ట్రేషన్ చేస్తారు.

స్లాట్ బుకింగ్ ద్వారానే రిజిస్ట్రేషన్లు..



ప్రియాంక, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్

ఇక మీదట స్లాట్ బుకింగ్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్లకు అనుమతి ఉంటుంది. అన్ని రకాల సేవలకు ఇదే పద్ధతి అనుసరించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి జిల్లా కేంద్రంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే స్లాట్ బుకింగ్ వెసులుబాటు కల్పించారు. రిజిస్ట్రేషన్ చేసుకునే వారు వెబ్ సైట్‌లో డాటా ఎంట్రీని జాగ్రత్తగా చేయాలి. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది. ఎక్కువ సమయం కార్యాలయాల్లో వేచి చూడాల్సిన అవసరం ఉండదు. పూర్తి లింక్ డాక్యుమెంట్లతో నమోదు చేయాలి.

సత్యదేవుడి సన్నిధిలో శ్రీరామ నామస్మరణం

గూడెంలో హనుమాన్ మాలధారణ



గూడెం ఆలయంలో హనుమాన్ దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

దండేపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): మండలం గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలోని అంజనేయస్వామి మందిరంలో శనివారం సుమారు 952 మంది హనుమాన్ భక్తులు దీక్ష స్వీకరించారు. ఈ నెల 22న హనుమాన్ పెద్ద జయంతి పురస్కరించుకొని దీక్ష స్వీకరించారు. దీక్షపరులు ఆలయ అవరణలో హనుమాన్ చాలీసా పఠనం చేశారు. అనంతరం పంచముఖి ఆంజనేయస్వామి, సత్యదేవున్ని దర్శించుకుని పూజలు చేశారు. దీంతో గూడెం పరిసర ప్రాంతం అంత శ్రీరామ నామస్మరణతో మారుమోగింది. ఈనెల 12న వైశాఖ పౌర్ణమిజాతర సందర్భంగా స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు.



కాలువకు మరమ్మతులు చేయించండి

కోటపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఏదులబంధం వద్ద ఉన్న తుంతుంగ ప్రాజెక్టు ఎడమ కాలువకు మరమ్మతులు చేయించాలని సాగుదారులు కోరుతున్నారు. ఈ కాలువ అన్నారం వైపు వెళ్లే మార్గంలో పలు చోట్ల కోతకు గురైందన్నారు. కోతకు గురి కావడంతో మరమ్మతులు లేక వచ్చే వర్షాకాలంలో కాలువంతా కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని వెంటనే అధికారులు స్పందించి కాలువ కింది పంట పొలాల సాగుదారులు వేడుకుంటున్నారు. అధికారులకు గత సంవత్సరం నుంచి చెబుతు న్నామని, ఇంత వరకు పట్టించుకోలేదని వారు వాపోయారు. కాలువ శిథిలమై కూలిపోతే పంట పొలాలకు నీరందని పరిస్థితి ఏర్పడుతుందని ఈ కాలువ కింద ఉన్న సుమారు 200 ఎకరాలు బీడు భూమిగా మారే ప్రమాదం ఉందని వాపోయారు. వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి కాలువకు మరమ్మతులు చేయించాలని కోరారు.

శీతలపానీయాల శాంపిల్స్ సేకరణ

లక్సెట్టిపేట, మే 10(ఆంధ్రజ్యోతి): లక్సెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కిరాణ దుకాణంలో కాలం చెల్లిన శీతల పానియాల శాంపిల్స్‌ను శనివారం ఫుడ్ సేఫ్టీ అధికారులు సేకరించారు. ఈనెల 9న రాత్రి జరిగిన ఘటనతో అధికారులు అప్రమత్తమై సదరు కిరాణ దుకాణంలో సోదాలు చేపట్టారు. కాలం చెల్లిన కూల్‌డ్రింక్స్ ఉండటంతో వాటిని సీజ్ చేసారు. అంతే కాకుండా కొన్ని చిన్న పిల్లలు తినే తినుబండారాలను, స్వీట్స్‌ను కూడా స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ శాంపిల్ టేకర్ నరేష్ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న శ్యాంపిల్స్ మొత్తం ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు 20రోజుల్లో రిపోర్టు వస్తుందన్నారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎస్సై సురేష్‌తో పాటు సంబంధిత అధికారులు సైతం పలు దుకాణాల్లో సోదాలు చేయనున్నట్లు తెలిసింది.

ఉత్సాహంగా సాగిన నడక పోటీలు



నడకపోటీల్లో పాల్గొన్న అధికారులు

బెల్లంపల్లి, మే10 (ఆంధ్రజ్యోతి): అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పాత బెల్లంపల్లిలోని నీలగిరి ప్లాంటేషన్‌లో అటవీశాఖ అధికారులు నడకపోటీలు నిర్వహించారు. వనంలో మనం ఆరోగ్యం కోసం నడక అనే నినాదంతో ఈ పోటీలు నిర్వహించినట్లు కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి తెలిపారు. పచ్చని చెట్ల మధ్య నడక పోటీలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్సహాన్ని కలిగిస్తాయన్నారు. ఈ నడక పోటీల్లో ప్రథమ బహుమతి కిరణ్, ద్వితీయ బహుమతి అకిల్, తృతీయ బహుమతి తిరుపతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సునిత, సురేశ్‌కుమార్, లక్ష్మణ్, నరేశ్ పాల్గొన్నారు.

టీడీపీ పూర్వ వైభవం కోసం కమిటీలు

పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మందమర్రి టౌన్, మే 10(ఆంధ్రజ్యోతి) : తెలంగాణాలో పూర్వ వైభవమే లక్ష్యంగా తమ పార్టీ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని టీటీడీపీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలతో నూతన కమిటీల నియామకం చేపడుతున్నామని, దీనిలో భాగంగా మందమర్రిలో కమిటీలను వేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్, నిమ్మ సురేష్, మహేందర్, మహిళా అధ్యక్షురాలు ఆర్‌కె జయ, జూపాక శ్యామల, ఉపాధ్యక్షురాలు బబ్బర భాగ్యలక్ష్మి, కోశాధికారి సామ కవిత, ప్రచార కార్యదర్శి రాజేష్, ఒడ్నాల సత్య నారాయణ, కళావతి, రాజీ, వరలక్ష్మి, రమ, శారద, పుష్ప పాల్గొన్నారు.

బీసీ పల్లె బాటను విజయవంతం చేయాలి

గర్మిళ్ల, మే 10 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రానికి ఆదివారం చేరుకోనున్న బీసీ పల్లెబాట యాత్రను విజయవంతం చేయాలని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం మంచిర్యాలలో విలేకరుల సమావేశంలో నా యకులు మాట్లాడుతూ బీసీ ఆజాది ఫె డరేషన్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ గ్రామ గ్రామాన ప్రజలను జాగృతి చేయడానికి ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి కొన్ని రోజుల క్రి తం యాత్రను ప్రారంభించారన్నారు. మంచిర్యాలకు చేరుకునే యాత్రకు బీసీ సంఘాల నాయకులు ఘనంగా స్వా గతం పలకాలని, బస్టాండ్ నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు అశోక్, మనో హర్, శ్రీనివాస్, వంశీ, హరీష్‌గౌడ్, వెంకన్న, రాజు, లతీఫ్, సందీప్ పాల్గొన్నారు.

కాసిపేట బీజేపీ మండలాధ్యక్షుడిగా సంపత్



కాసిపేట, మే10(ఆంధ్రజ్యోతి): కాసిపేట మండల బీజేపీ అధ్యక్షుడిగా రెండో సారి సూరం సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జిల్లా ఎన్నికల ప్రబారి బద్దం లింగారెడ్డి సూరం సంపత్‌కు అధ్యక్ష నియామక పత్రం అందజేశారు. డీజీపీ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సంపత్ క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం రెండవసారి కూడ సంపత్‌కుమార్‌నే అధ్యక్షుడిగా నియమించిందన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, తులా ఆంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమ్మెను జయప్రదం చేయాలి

మందమర్రిరూరల్, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20న జరిగే సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని సీఐటీయూ ఆర్కేపీ సీఎస్పీ పిట్ సెక్రటరీ శ్రీనివాస్, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకుడు ఆశన్నలు పేర్కొన్నారు. శనివారం ఎస్పీపీలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కుల కాలరాస్తుందన్నారు. కేంద్రం విధానాలకు నిరసనగా, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, రామస్వామి, ఐలయ్య, సంజీవ్, మల్లేష్, అమీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకపోడ్...

హక్కులను సాధించుకోవాలి



మాట్లాడుతున్న మారినేని భూమేష్

జన్నారం, మే 10 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ నాయకపోడ్‌ల హక్కులను సాధించుకోవడానికి ఐక్యంగా పోరాటాలు చేయాలని ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు మారినేని భూమేష్ అన్నారు. శనివారం ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన మద్ది రాంచందర్ 25వ వర్ధంతిని మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చన్నారు. ఆదివాసీ నాయకపోడ్‌లు, గిరిజనులు ఉన్నత చదువులు చదువుకోవాలని, చదువు తోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్, అశోక్, రాజం, వెంకయ్య, బాపన్న, చిన్నన్న, జితేందర్, పోశన్న, అర్జున్, రాజశేఖర్, రాజన్న, పాల్గొన్నారు.



రాజుగూడ కడెం ప్రధాన కాలువ పక్కన రెయిలింగ్ లేని వంతెన



మామిడిపల్లి దొంగ మోరీ వద్ద రెయిలింగ్ లేని కడెం ప్రధాన కాలువ వంతెన

ఆదమరిస్తే అంతే సంగతులు..

వంతెనల వద్ద పొంచి ఉన్న ప్రమాదం..

దండేపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలంలోని తాళ్లపేట కుంటలగూడ కట్ట నుంచి మొదలు తానిమడుగు వరకు కడెం ప్రధాన కాలువ ఆయకట్టు కింద నుంచి ప్రవహించే వాగులపై కాల్వను అనుకుని నిర్మించిన వంతెనల వద్ద ప్రమాదం పొంచి ఉంది. వంతెనలకు ఇరువైపుల గల రక్షణ దిమ్మెలను గుర్తు తెలియని వ్యక్తులు కోసుకెళ్లారు. దీంతో వంతెనల వద్ద ఏ మాత్రం ఆదమరిచిన ఆటు వాగులోనో, లేదా కడెం కాల్వలోనే పడిపోయే ప్రమాదం ఉంది. దండేపల్లి మండలంలోని రాజుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో కుంటలగూడ కట్ట నుంచి మొదలు తానిమడుగు వరకు కడెం కాల్వలకు అనుకోని ఉన్న వంతెనలకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు లేక ప్రమాదకరంగా మారాయి. అయినప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు స్పందించి వంతెనల ఇరువైపుల రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా మద్దిరాంచందర్ వర్ధంతి

కాసిపేట, మే10 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం వ్యవస్థాపకులు మద్దిరాంచందర్ 25 వ వర్ధంతి వేడుకలను దేవాపూర్‌లో శనివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీనా యక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొ మ్ముల బాపు మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం అ భ్యున్నతి కోసం చైతన్యం పరిచినందుకు గ్రామాల్లో తిరుగుతూ ఎనలేని కృషి చేశారన్నారు. చదువు వల్లనే విజ్ఞానం పెరిగి ప్రజల్లో చైతన్యం వస్తుందని నమ్మి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఆదివాసీ గిరిజ న కుటుంబాలను బడి బాట పట్టించాడు. అలాగే తన సొంత ఇంటిని వసతి గృహంగా మార్చి ఉచితంగా చదువును అందించిన ఘనత రాంచందర్‌దేఅన్నారు. ఆయన ఆశయాలను, సేవలను, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆదివాసీ జెండా ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తత్ర భీంరావు, మండల అ ధ్యక్షులు బద్ది శ్రీనివాస్, స్థానిక నాయకులు మేరుగు శంకర్, రొడ్డ అనిల్, పెంద్రం ఇస్రు, రాజి రెడ్డి, కొడప ప్రేంసాగర్, శ్యాంసుందర్, సంజీవ్ పాల్గొన్నారు.

రాంచందర్ సేవలు మరువలేనివి

మందమర్రిరూరల్: ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మద్ది రాంచందర్ సేవలు మరువలేనివని సంఘం గౌరవాధ్యక్షులు లౌడం రాజ్‌కుమార్, మేసినేని రాజన్నలు పేర్కొన్నారు. శనివారం అందుగులపేట గ్రామంలో రాంచందర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మద్ది రాంచందర్ ఆదివాసీ నాయకపోడ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



దేవాపూర్‌లో మద్ది రాంచందర్‌కు నివాళులు అర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

రద్దీ ప్రదేశాల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు


కోల్‌సిటీ, మే 10(ఆంధ్రజ్యోతి): దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో శనివారం గోదావరిఖని పట్టణంలోని పలు రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బంబ్ స్క్వాడ్ తనిఖీలు జరిపింది. ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్‌ఐలు గోదావరిఖని బస్టాండ్, సింగరేణి మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జీఎం ఆఫీస్, కోర్టు ప్రాంగణాల్లో బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. లగేజీలు, పార్సిళ్లు, బ్యాగులను తనిఖీ చేశాయి.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జైపూర్, మే 10 (ఆంధ్రజ్యోతి) : రైతులు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎస్ఐ హబీబ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎండలో ఉండ కుండా చలువ పందిర్ల కింద ఉండాలని సూచించారు. వర్షం వచ్చే సమయంలో ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు ఇండ్లలోనే ఉండాలని బయటకు రా వద్దన్నారు. ఎక్కువగా నీరు తాగాలని సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మల్లయ్య, ప్రసాద్, హోంగార్డు రాజేశ్వరి , రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్న పోలీసులు



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మెర గ్రామంలోని 33 కేవీ లైన్, సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన నియామకం



నియామక పత్రంతో రమేష్ యాదవ్

చెన్నూరు, మే 10 (ఆంధ్రజ్యోతి) : భారత యాదవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా చెన్నూరుకు చెందిన సిద్ది రమేష్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా కరీంనగర్‌కు చెందిన మంజులవాణి యాదవ్ ఎన్నికయ్యారు. తన ఎన్నికకు కృషి చేసిన జాతీయ నాయకులకు రమేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి కృష్ణయాదవ్, రామ్, మంజులవాణి పాల్గొన్నారు.



ఇక చకచకా..

- 15 నిమిషాల్లోపే రిజిస్ట్రేషన్
- రేపటి నుంచి కొత్త విధానానికి శ్రీకారం
- ముందస్తు స్లాట్ బుకింగ్ తప్పనిసరి
- పని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- మంచిర్యాలలో ఇకమీదట ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌లు

మంచిర్యాల, మే 10 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అవినీతికి ఆస్కారం లేకుండా త్వరగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ నూతన విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం 15 నిమిషాల్లోపే పూర్తయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఆస్తుల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో వేగం పెంచేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం ఈ నెల 12 నుంచి మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అమలు కానుంది.

స్లాట్ బుకింగ్ తప్పనిసరి...

కొత్త విధానంలో అన్ని రకాల రిజిస్ట్రేషన్లకు ఇక మీదట ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. స్లాట్ బుకింగ్ ఇప్పటి వరకు సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, మార్టిగేజ్ డీడ్లకు మాత్రమే ఉంది. ప్రస్తుతం వాటితో పాటు జీపీఏ, లీజు, వీలునామా ఇతర అన్ని రకాల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేశారు. అంటే ఇక మీదట స్లాట్ బుకింగ్ లేకుండా ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు జరుగవు. "registration.telangana.govt.in వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయాన్ని ఎంపిక చేసుకుని స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. తమకు కేటాయించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని తక్కువ సమయంలోనే తిరిగి వెళ్లిపోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకునే వారు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌లోని సిటిజన్ లాగిన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. స్లాట్ బుకింగ్ సమయంలో ఆస్తులు అమ్మేవారు, కొనేవారి వివరాలతో పాటు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయాలి. అలాగే సదరు ఆస్తులకు సంబంధించిన అన్ని లింక్ డాక్యుమెంట్ల సమాచారం అప్లోడ్ చేయాలి. ఇవన్నీ నమోదు చేశాక రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత చెల్లించాలి? అనేది వెబ్‌సైట్‌లో ఆటోమెటిగ్గా జనరేట్ అవుతుంది. వీటికి సంబంధించిన ఫీజులు నెట్ బ్యాంకింగ్ లేదా యూపీఐ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.



మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

వేగవంతంగా రిజిస్ట్రేషన్లు..

కొత్త విధానంలో రిజిస్ట్రేషన్లు సులభతరంగా, వేగవంతంగా జరుగుతాయి. ఒక్కో డాక్యుమెంట్‌కు కేవలం 10 నుంచి 15 నిమిషాల సమయం మాత్రమే పడుతుంది. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయ భూములకు సంబంధించి ఇప్పుడు భూ భారతి విధానంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ మాదిరిగానే స్లాట్ బుక్ చేసుకుని వేగవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, మార్టిగేజ్ డీడ్, జీపీఏ, లీజు, వీలు నామాతో పాటు అన్ని సేవలు అందుబాటులో ఉంటా యి. రిజిస్ట్రేషన్లకు ముందుగా వెబ్‌సైట్‌లోకి వెళ్లి స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒక రోజులో రెండు విడతలుగా స్లాట్‌లు బుక్ సుకునే అవకాశం ఉంది.

మంచిర్యాలకు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌లు..

మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అదనంగా మరో సబ్ రిజిస్ట్రార్‌ను నియమిస్తున్నందున ఎక్కువ సంఖ్యలో స్లాట్లు అందుబాటులో ఉంచారు. కొత్త సబ్ రిజిస్ట్రార్ సోమవారం నుంచి విధుల్లో ఉండనున్నారు. సబ్ రిజిస్ట్రార్... (తరువాయి 7లో)

కొనుగోళ్లు రెండు రోజుల్లో పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ మోతీలాల్



నిర్వాహకులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

లక్షెట్టిపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): రానున్న రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేసి సేకరించిన ధాన్యాన్ని రైస్‌మిల్స్‌కు తరలించి సెంటర్‌ను మూసి వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ కేంద్రం నిర్వాహకులకు సూచించారు. శనివారం అడిషనల్ కలెక్టర్ మున్సిపాలిటీలోని ఇటిక్యాల మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో దిలీప్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. కొనుగోళ్ల ప్రక్రియను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోళ్లు పూర్తి కావడంతో ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్లతో పాటు మిల్లుకు తరలించిన ధాన్యం వివరాలు అదే విధంగా ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను కేంద్రం నిర్వాహకుడు కోల పురుషోత్తం అధికారులకు వెల్లడించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈసెంటర్‌లో ఇప్పటి వరకు 15200క్వింటాళ్ల ధాన్యం రైతుల నుంచి సేకరించామని అందులో 14700క్వింటాళ్ల ధాన్యం బస్తాలను కేటాయించిన రైస్‌మిల్లులకు పంపించారని ఇంకా సుమారు 400 క్వింటాళ్ల ధాన్యం మిల్లుకు తరలించాలన్నారు. ఈసెంటర్‌లో ఇంకా 600క్వింటాళ్ల ధాన్యం తూకం వేయాల్సి ఉందని అది సోమవారం వరకు పూర్తి చేసి కేంద్రం మూసేయాలని నిర్వాహకులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతుల శ్రేయస్సు కోసం రెండో శనివారం సెలవు దినం ఉండి కూడా కొనుగోలుకేంద్రంలో విధులు చేస్తున్న వారిని అభినందించారు.

మెడికల్ కాలేజీ నిర్మాణం ఘనతే మాదే

మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



గుడిపేటలోని మెడికల్ కాలేజీని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

హాజీపూర్, మే10(ఆంధ్రజ్యోతి):మెడికల్ కాలేజీ నిర్మాణం బీఆర్ఎస్ పార్టీ ఘనతే అని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్‌రావు స్థానిక నాయకులతో కలిసి గుడిపేటలోని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా విద్యావైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించి ముందు చూపుతోనే ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేశారన్నారు. వారి హయాంలో వేల కోట్లలో పనులు చేసినాగాని ఇంతగా ప్రచారం చేసుకోలేదన్నారు. ప్రస్థుత ఎమ్మెల్యే ఐదు కోట్ల పనులు చేసిన గాని పది సార్లు చెబుతున్నారన్నారు. ఈ మెడికల్ కాలేజీ నిర్మాణం త్వరగా జరిగితే తనకు గుర్తింపు ఉండదని నిర్మాణ పనులు కావాలని ఆలస్యం చేస్తూ కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఈ కాలేజీ పూర్తయితే ఎక్కడ మాజీ ఎమ్మెల్యేకు పేరు వస్తుందోనని అక్కసుతో పనుల పురోగతిపై ఆలోచన చేయడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పద్మన్‌పల్లి లిఫ్ట్, అంతర్గామ బ్రిడ్జి నిర్మాణాలను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్, నస్పూర్, మంచిర్యాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల హక్కుల కోసమే పోరాటాలు : సీపీఐ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మందమర్రి టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి):పేదల సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధనే లక్ష్యంగా తమ పార్టీ పోరాటాలు చేస్తుందని మందమర్రి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బీమనాథుని సుదర్శన్, సలేంద్ర సత్యనారాయణ, కామెర దుర్గారాజు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఆవిర్భావ దినోత్సవం జరుపుతూనే ప్రజలను చైతన్యవంతును చేస్తామన్నారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాడుతున్నామన్నారు. ఈ నెల 18న మహాసభ నిర్వహిస్తామని, సింగరేణిలో నూతన గనులు, ఉపాధి అవకాశాలు పెంచాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న పారిశ్రామిక విధానాలను ఎండగడతామన్నారు. ఈ సభలో పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో బండారి రాజేశం, బియ్యాల పద్మ, ఆంటోని దినేష్, ఆర్ జనార్దన్, ఉప్పులేటి తిరుపతి, సుంకర శ్రీనివాస్, నర్సయ్య, పాల్గొన్నారు.

చెట్ల పొదల తొలగింపు

భీమారం, మే 10 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత చర్యల దృష్ట్యా భీమారం ఎస్ఐ శ్వేత మండలంలోని జోడువాగు వంతెన, హైవే రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్ల పొదలను పంచాయతీ సిబ్బంది, పోలీసులతో చేత తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చెట్లపొదలు రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా చెట్ల పొదలను తొలగించామన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు బారీకేడ్లను ఏర్పాటు చేస్తున్నామని, వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు కిరణ్, హోంగార్డు లస్మయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



చెట్ల పొదలను తొలగింపజేస్తున్న ఎస్ఐ శ్వేత

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

లక్షెట్టిపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): శ్రీలక్ష్మి నరసింహ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. శనివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని స్వయంభూ ఆలయంగా ప్రసిద్ధిగాంచినది ఆలయ అభివృద్ధి కోసం గతంలో కూడా సన్నాహాలు చేశారు కానీ ముందుకు సాగ లేదన్నారు. దేవాదయ శాఖ అధికారులు కూడా ఆలయ అభివృద్ధికి సహకరించనున్నట్లు తెలిపారు. ఈఆలయంలో ఈనెల 12 నుంచి గిరి ప్రదక్షణలను కూడా ఉంటుందని సభ్యులు వెల్లడించారు.

ఆసుపత్రి పనులు వేగంగా పూర్తిచేయాలి

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

లక్షెట్టిపేట, మే 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కళాశాల భవన నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే నాయకులతో కలిసి భవనాల నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్నతనంలో విద్యను అభ్యసించిన కళాశాల, పాఠశాల భవనాల పునర్నిర్మాణాలు తన హయాంలో చేపట్టడం తనకు చాలా గర్వంగా ఉందన్నారు. రానున్న కొన్ని తరాల పిల్లలకు సకల సౌకర్యాలు ఉండే లా భవనం నిర్మిస్తామని అంతే కాకుండా కళాశా లలో అన్ని వసతులు, పూర్తి స్థాయిలో అధ్యాపకులు ఉండేందుకు కూడా తాను కృషి చేస్తానన్నారు. కార్పొరేటుకు ధీటుగా మన నియోజకవర్గంలో విద్య, వైద్యం ప్రజలకు అందించడమే లక్ష్యం అన్నారు. అందుకే ఏడాది పూర్తి కాకుండానే కళాశాల భవనం నిర్మించామని, ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సి ఉండగా కొన్ని మార్పులు, చేర్పులతో ఆలస్యం అయ్యిందని వచ్చే నెలలో ప్రభుత్వ ఆసుపత్రి భవనంతో పాటు కళాశాల భవనం కూడా ప్రారంభించి ప్రజలకు నాణ్య మైన విద్య, వైద్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు సురేష్, పవిత్ర, స్రవంతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరీఫ్, మండల అధ్యక్షుడు పింగిళి రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూష ణం, నాయకులు చింత అశోక్, పూర్ణచందర్‌రావు, గడ్డం త్రిమూర్తి పాల్గొన్నారు.



లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

మందమర్రి టౌన్, మే 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంగడిబజార్‌లో గల శివకేశవ సంజీవాంజనేయ స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు వివిధ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించారు. ఆలయ పూజారి దిలీప్ శుక్లశర్మ మాట్లాడుతూ స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

జన్నారం చేరుకున్న బీసీ మేలుకొలుపు యాత్ర

జన్నారం, మే 10 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని కోరుతూ బీసీ ఆజాదీ ఫెడరషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ మేలు కొలుపు రథయాత్ర శనివారం జన్నారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక జ్యోతి గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ మాట్లాడు తూ దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలు సరైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. బీసీలకు జనాభా ప్రాతి పదికన అవకాశాలను కల్పించాలని కోరారు. 78 సంవత్సరాలుగా బీసీ ల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. బీసీల అభివృద్ధికి మండల్ కమిషన్ చేసిన సిఫా ర్సులను తుంగలో తొక్కారన్నారు. బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, నర్సయ్య, లక్ష్మీనారాయణ, అశోక్, భాస్కర్‌గౌడ్, నర్సగౌడ్, కుమార్, భాస్కర్, పోశెట్టి, సతీష్, మహేష్, మనోహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జన్నారంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

జవాన్ మృతికి సంతాపం

గర్మిళ్ల, మే 10 (ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్ ముష్కరుల కాల్పుల్లో మృతి చెందిన తెలుగు జవాన్ సైనికుడు మురళీ నాయక్‌కు శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలపారు. పాకిస్థాన్‌పై భారత్ చేస్తున్నది ధర్మయుద్ధమని, ప్రజలందరు ఏకమై సైన్యానికి అండ గా నిలుద్దామని నినాదాలు చేశారు. నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ, అశోక్, వడ్డేపల్లి మనోహర్ పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 19-05-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.5-7-100/5, 1 వ అంతస్తు,అప్పలనర్సయ్య కాంప్లెక్స్, నిర్మల్ - 504106

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
NIRMLPJ2411060015	PUSHPA DHONIGIRI	NIRMLPJ2411130011	EPPA SAVITHA
NIRMLPJ2411080010	NARESH LAKKAKULA	NIRMLPJ2411140003	SREENU CHINTHAKUNTA
NIRMLPJ2411080008	CHIRUMANI LAXMAN	NIRMLPJ2411180010	MARIPEDDA LASUM BAI
NIRMLPJ2411090021	PITLA PRABHAS	NIRMLPJ2411190017	KONDAJI CHANDRAIAH
NIRMLPJ2411110012	SHAIK ALI	NIRMLPJ2411290006	CHINNA POSHETTI JILKARI

వేలం తేది: 19-05-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.6-7-74/1&2, 2 వ అంతస్తు,ఖుర్షీదున్,అదిలాబాద్-504001

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
ADILDPJ2411200002	MOHAMMED JUNAID		

వేలం తేది: 19-05-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 3-1-92/18, 1 వ అంతస్తు,నిజామాబాద్ రోడ్,ఆర్మూర్ జిల్లా,నిజామాబాద్-503224,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
BHGALPJ2411060014	GANDLA RAGHUVARAN	BHGALPJ2411300008	RAGI NARENDHAR
ARMOOPJ2411200003	LAXMAPURAM VINOD KUMAR	BHGALPJ2408290004	RAGI VINAY

వేలం తేది: 19-05-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 1-5-79/48/1, 1 వ అంతస్తు,మహాలక్ష్మి జ్యువెలరి మార్కెట్ ఎదురుగా,పాత పోస్టాఫీసు,భైంసా,అదిలాబాద్ జిల్లా-503103,

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
CDBHSPJ2408080019	RADHA BAYAMOLLA	CDBHSPJ2408290011	GIRI PRATIKSHA
CDBHSPJ2411150004	CHOWDARI NAVEEN	CDBHSPJ2408280014	MOINUDDIN SHAIK

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ యం.అశోక్ కుమార్ సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటి రోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.05.2025
స్థలం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలి

దండేపల్లి, మే 10 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ డీఆర్‌డీవో అధికారి కిషన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలు, తూకం వేసిన బస్తాలను పరిశీలించి, లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించాలని, జిల్లాలోని కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యలు లేకుండా కొనుగోళ్లను వేగవంతం చేయడం, లోడింగ్, అన్‌లోడింగ్‌లో ఆలస్యం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాన్నారు. కేంద్రాల్లో సంచుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకుని తెప్పించుకోవాలన్నారు. తూకం వేసి ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు రైస్‌మిల్లుకు తరలించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జేఆర్ ప్రసాద్, ఐకేపీ ఏపీఎం భూపతి బ్రహ్మయ్య, సీసీలు లావణ్య పాల్గొన్నారు.



నెల్కివెంకటాపూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో కిషన్

భారత సైన్యానికి సెల్యూట్

ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలక్రైం, మే 10 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు భారత త్రివిధ దళాల సైన్యం ధీటుగా సమాధానం చెప్పిందని భారత సైన్యానికి సెల్యూట్ అని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి సంఘీభా వంగా శనివారం రాత్రి మాజీ సైనికులతో పాటు కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే కవాతు నిర్వహిం చారు. అమరులైన సైనికులకు నివాళులు అర్పించారు. భారత సైన్యం వీరోచిత యుద్ధానికి పాకిస్థాన్ చతికిలపడడంతో యుద్ధం ఆపాలని సంధికి దిగిందన్నారు. అనంతరం మాజీ సైనికులను సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, నాయకులు గడ్డం త్రిమూర్తి, చిట్ల సత్యనారాయణ, పూదరి తిరుపతి, వేణు, సల్ల మహేశ్, ఆరీఫ్, రమేశ్, తోట రవి, బియ్యాల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, ఖలీల్ పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న మాజీ సైనికులు, ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ